2026-27 చెరకు క్రషింగ్ సీజన్‌కు మధుకాన్ షుగర్స్ చెరకు మద్దతు ధర టన్నుకు రూ.3,800లు చెల్లింపు



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖిమ్మం

ఆదివారం 8 నవంబర్ 2026 పేజీలు : 8



బాంబులతో చెలగాటం..

ప్రజల ప్రాణాలు గాల్లోకి!

- కల్లూరులో క్రాకర్స్ దుకాణాలదే ఇష్టారాజ్యం.. నిబంధనలకు తిలోదకాలు!
- జీఎస్టీకి ఏగనామం.. అగ్నిమాపక భద్రత గాలికి!
- అనుమతులు ఉన్నాయా? లేవా? అధికారులకే తెలియాలి!
- కోట్ల రూపాయల వ్యాపారానికి పర్యవేక్షణ ఏదీ?
- పండుగ ముగిశాక తనిఖీలా.. ప్రమాదం జరిగాక స్పందిస్తారా?

కల్లూరు, నవంబర్ 07 : ప్రజా జ్యోతి

దీపావళి పండుగ వేళ కల్లూరు పట్టణంలో క్రాకర్స్ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోందా? ప్రభుత్వ నిబంధనలు అమలవుతున్నాయా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. బాణసంచా విక్రయాల పేరుతో కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు అంచనాలు వినిపిస్తుండగా, భద్రతా ప్రమాణాలు, అనుమతులు, పన్నుల చెల్లింపులపై మాత్రం అనేక అనుమానాలు

- మిగతా6లో

కల్తీ మద్యం పై కదిలిన ఎక్సైజ్ అధికారులు...

మంగాపురంలో టాస్క్ ఫోర్స్ దాడులు.

48 క్వార్టర్స్ స్వాధీనం...ఒకరిపై కేసు నమోదు.

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రజా జ్యోతి:



కల్తీ మద్యం కలకలం పై ఎక్సైజ్ అధికారులు కదిలారు. మండలం లోని మంగాపురంతండా లో శనివారం ఎక్సైజ్ టాస్క్ఫోర్స్ అధికారులు దాడులు చేశారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ధీరావత్ కోటేశ్వరరావు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయటంతో పాటు, సోషల్ వీ మీడియా లో అనదికార మద్యం పై వైరల్ చేయటంతో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి టాస్క్ ఫోర్స్ ను తనీఖీలకు ఆదేశించారు. ఈ మేరకు గ్రామంలో పలు చోట్ల తనీఖీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఓ మహిళ వద్ద 48 క్వార్టర్స్ (సూర్యాపేట జిల్లా కు చెందిన మందు) ను స్వాధీనం చేసుకున్నారు. సదరు మహిళ పై కేసు నమోదు చేశారు. కాగ్నా కల్తీ మద్యం అంటూ సోషల్ మీడియా లో వైరల్ చేయటంతో పట్టుకున్న మద్యం ను పరీక్షల నిమ్మిత్తం ల్యాబ్ కు పంపించినట్లు నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ వేమిరెడ్డి రమ్య తెలిపారు. ఈ దాడులకు సంబంధించి మంగాపురంతండా కు చెందిన కవిత పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



బోనకల్ అభివృద్ధికి మహర్దశ

బోనకల్, నవంబర్ 7(ప్రజా జ్యోతి):

బోనకల్ మండల అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం జరగనుందా? ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రధాన రహదారుల విస్తరణకు మార్గం సుగమం కానుందా? బోనకల్–ఖమ్మం, వైరా–జగ్గయ్యపేట ప్రధాన రహదారులను నాలుగు లైన్లుగా అభివృద్ధి

- మిగతా3లో

రహదారుల సర్వేతో ఆక్రమణదారుల్లో అలజడి.?

నాలుగు లైన్ల రోడ్డుగా బోనకల్--ఖమ్మం

వైరా--జగ్గయ్యపేట ప్రధాన రహదారులు!

హ్యామ్ రోడ్ల ఏర్పాటుతో మారనున్న బోనకల్ రూపురేఖలు

ప్రభుత్వ రహదారుల ఆక్రమణదారులకు తప్పని తిప్పలు

హద్దుల గుర్తింపుతో అక్రమాల బండారం బయటపడేనా.?

నారాయణపురంలో ఉచిత వైద్య శిబిరం

నిర్వహించిన "నవ శకం"స్వచ్ఛంద సంస్థ

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు



బోనకల్, నవంబర్ 7(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో 'నవశకం' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు ప్రారంబించారు . ఈ శిబిరంలో వైద్య నిపుణులు గ్రామస్తులకు ఉచితంగా బిపి, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం ఇటువంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన 'నవశకం' సంస్థ ప్రతినిధులకు సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు , గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరివేద కనకరావు, కొమ్మినేని అనిత, బత్తినేని తిరుపతయ్య, అంచ భాస్కరరావు, ఆశా రమణ, సరోజిని ,గ్రామ పెద్దలు హాజరయ్యారు.

పాలంలో పాము కాటుకు గురైన మహిళ



బోనకల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన మంద లక్ష్మీ (45) అనే మహిళ తన యొక్క పత్తి పొలంలో పత్తి తీస్తుండగా పాము కాటుకు గురి అయింది. వెంటనే స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోట భానుసహాన్, పైలెట్ మిడిదిద్ది మిథున్ చక్రవర్తి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్య సేవల నిమిత్తము ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పందిళ్ళపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాల పనులు ప్రారంభం

చింతకాని నవంబర్ 07ప్రజాజ్యోతి : మండల పరిధిలోని పందిళ్ళపల్లిలో విద్యుత్ స్తంభాల(జుఞ్ఞవఅంఅశీఅ జూశీశ్రీవం) పనుల ప్రారంభం చింతకాని, నవంబర్ 07: ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల సమీపంలో ఈరోజు నూతన విద్యుత్ లైన్ల (జుఞ్ఞవఅంఅశీఅ ూశీశ్రీవం) పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ప్రత్యేకంగా మంజూరు చేసిన నిధులతో ఈ పనులను చేపట్టారు.గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి,లో-వోల్టేజీ ఇబ్బందులను అధిగమించడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ. 20.04 లక్షల బడ్జెట్‌ను కేటాయించారు.ఈ నిధులతో గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల మరియు దూరంగా ఉన్న ఇళ్ళకి స్తంభాలను ఏర్పాటు చేసే పనులను ఈరోజు అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ, వత్సవాయి జానకిరాములు, ఉప సర్పంచ్ మేకల కల్పన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగసూరా రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనం ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.వీరితో పాటు ఎన్పీడీసీఎల్ బోనకల్ ఏడీఈ, నాగులవంచ,సంబంధిత కాంట్రాక్టర్



మరియు విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు ఈ పనుల ప్రారంభోత్సవంలో భాగస్వాములయ్యారు. గ్రామాభివృద్ధికి మరియు విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

బౌద్ధక్షేత్రం ను టూరిజం కారిడర్ ఏర్పాటు చేయాలి



బౌద్ధక్షేత్రం అతి పెద్ద పర్యాటక కేంద్రంగా నిలుస్తుంది.

జాతీయ పురావస్తు శాఖ నిపుణులు వసంత్ షిండే.

నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రజా జ్యోతి: బౌద్ధక్షేత్రం వద్ద టూరిజం కారిడర్ ను ఏర్పాటు చేయాలని జాతీయ పురావస్తు శాఖ నిపుణులు వసంత్ షిండే సూచించారు. బౌద్ధక్షేత్రం, బైరాగిగుట్ట తదితర పరిసర ప్రాంతాలలో గత మూడు రోజుల క్రితం నిర్వహించిన' తవ్వకాలు జరిపిన ప్రదేశాలను శనివారం ఆయన పరిశీలించారు. పలు ప్రదేశాలను సందర్శించి తవ్వకాలలో బయటపడ్డ వస్తువులను పరిశీలించారు. పురావస్తు శాఖ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం బౌద్ధక్షేత్రం వద్ద విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... స్థూపం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర రెవిన్యూ.. గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు సందర్శన చేసినట్లు తెలిపారు. బౌద్ధస్థూపం వద్ద తవ్వకాలు జరిపిన చోట షెడ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అమరావతి, విజయవాడ, మధిర, నాగులవంచ మీదుగా వాణిజ్య మార్గం గా ఒక నగరంగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. స్థూపం వద్ద మ్యూజియం ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటకులకు బౌద్ధ సూస్థం చరిత్ర తెలుస్తుందన్నారు. బౌద్ధస్థూపం అభివృద్ధికి స్థానికుల సహకారం చాలా అవసరం అన్నారు. అభివృద్ధిలో వారిని భాగస్వామ్యులను చేయాలని సూచించారు. త్వరలో బౌద్ధక్షేత్రం పెద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జునావు, డిప్యూటీ డైరెక్టర్ పి.నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ గంగాదేవి, మల్లు నాయక్, వేదకుమార్, నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్, సిద్ధార్థ ప్రకృతి ఆశ్రమం వైద్యులు కె.వై.రామచందర్రావు, ఎనిర్వాల్మెంట్ సంస్థ అధ్యక్షుడు దుడ్డెల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



నడ్డి వినోద్ మృతికి మట్టా నివాళి



సత్తుపల్లి నవంబర్07(ప్రజా జ్యోతి) పట్టణంలోని వెంగళరావు కాలనీకి చెందిన నడ్డి వినోద్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి స్వగృహానికి వెళ్లి, వినోద్ పార్థివదేహంపై పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, ఆ భగవంతుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ అభివృద్ధికి మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

చేసేందుకు ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుండటంతో ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. హ్యామ్ రోడ్ల నిర్మాణం కార్యరూపం దాలిస్తే బోనకల్ రూపురేఖలే మారనున్నాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా వ్యాపార, వాణిజ్య రంగాలకు సైతం కొత్త ఊపిరి లభించనుంది. సర్వేతో ఆక్రమణదారుల్లో వణుకు పుట్టిస్తుంది. మరోవైపు ప్రధాన రహదారుల విస్తరణకు సంబంధించి కొలతలు, సర్వే ప్రక్రియపై చర్చ మొదలవడంతో ప్రభుత్వ రహదారులను ఆక్రమించుకున్న వారిలో గుబులు మొదలైనట్లు తెలుస్తుంది. ఏళ్ల తరబడి రహదారి స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన వారు ప్రభుత్వ భూముల్లో పాగా వేసిన వారు ఇప్పుడు ఆందోళన చెందుతున్న పరిస్థితి కనిపిస్తోంది. రహదారుల అసలు హద్దులు గుర్తిస్తే ఆక్రమణల వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశముంది. ఆక్రమణలకు ఇక అడ్డుకట్ట పడేనా.? ప్రభుత్వ రహదారుల పరిధిలో ఉన్న ఆక్రమణలను అధికారులు గుర్తించి తొలగిస్తారా? రహదారి విస్తరణలో భాగంగా పాత హద్దులను పునఃపరిశీలిస్తారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రహదారుల అభివృద్ధి పేరుతో ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



బోనకల్‌కు మొదలైన అభివృద్ధి బాట!

హ్యామ్ రోడ్ల నిర్మాణం పూర్తయితే బోనకల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు రవాణా కష్టాలు తగ్గనున్నాయి. ఖమ్మం, వైరా, జగ్గయ్యపేట ప్రాంతాలకు ప్రయాణం మరింత సులభతరం కానుంది. రహదారుల వెంట వ్యాపార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. మొత్తానికి నాలుగు లైన్ల రహదారుల కల సాకారమైతే బోనకల్ అభివృద్ధి పటంలో మరో ముందడుగు పడినట్లే. దీనితో బోలకల్ ప్రజల చిరకాల కోరిక తీరినట్లు ప్రజల్లో కనిపిస్తుంది. మరోవైపు ఆక్రమణదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. ఏది ఏమైనా ప్రజా ప్రభుత్వంలో బోనకల్ కు రూపురేఖలు మారనున్నాయి.

108 అంబులెన్స్ సేవల కోసం ఈఎంటి ఉద్యోగ నియామకాలు

జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్

బోనకల్, నవంబర్ 7(ప్రజా జ్యోతి): తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఒక మంచి అవకాశం అందుబాటులోకి వచ్చింది. జీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ సేవల కోసం అత్యవసర వైద్య నిపుణుల (ఈఎంటి) ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజురుద్దీన్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేయబడింది. ఈ ఉద్యోగ నియామకాల ప్రక్రియలో భాగంగా నేరుగా వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించబడుతోంది. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వేదికగా ఈ ఇంటర్వ్యూలు జరగనున్నాయి. ఇంటర్వ్యూ జరిగే తేదీ 09 నవంబర్ 2026 సోమవారం ఉదయం 11:00 నుండి సాయంత్రం 4:00 వరకు నిర్ణయించబడింది. జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఈ నియామకాలను నిర్వహిస్తోంది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) పోస్టులకు ఎంపికైన వారు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ప్రాథమిక వైద్య సేవలు అందించే బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట కొన్ని కీలక పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. వీటిలో విద్యా అర్హత



ధృవపత్రాలు, పూర్తి వివరాలతో కూడిన తాజా రెజ్యూమ్ , ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలి.ప్రజల ప్రాణాలను కాపాడే ఈ మహత్తర సేవలో భాగస్వాములు కావాలని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ నియామకానికి సంబంధించిన మరిన్ని వివరాల కొరకు 9154918117 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని అన్నారు.

కృషి బైపాస్ రోడ్‌లో కొండచిలువ కలకలం

12 అడుగుల భారీ కొండచిలువ



సత్తుపల్లి నవంబర్07 (ప్రజా జ్యోతి) సుమారు మూడు నెలల క్రితం కృషి రోడ్ లోని ఫ్లాట్ల వద్ద ఉన్న పొదల్లో కొండచిలువ సంచరిస్తున్నట్లు స్థానికులు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , మున్సిపల్ చైర్‌పర్సన్ రిహన కమల్ పాషా దృష్టికి తీసుకువ చ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంబంధిత అధికారులతో మాట్లాడి, జేసీబీ సహాయంతో ఫ్లాట్ల పరిసరాల్లో పేరుకుపోయిన పొదలు, ముళ్లచెట్లు పూర్తిగా తొలగించి ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.దీంతో ఆ ప్రాంతం పరిశుభ్రంగా మారింది. అయితే అప్పట్లో సంచరిస్తున్న కొండచిలువ అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయింది. తాజాగా అదే ముళ్ల తీగల ఫ్యాక్టరీ రోడ్డు పరిసరాల్లో మరోసారి కొండచిలువ కనిపిం చడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీ శాఖ అధికారులు రాత్రి సమయంలో అక్కడికి చేరుకుని కొండచిలువను సురక్షితంగా పట్టుకున్నారు.ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా పాములు కనిపిస్తే వాటిని పట్టుకోవడానికి ప్రయత్నించకుండా, వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపినారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్, పుస్తకాల పంపిణీ

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్

మైనారిటీ అభ్యర్థులు నవంబర్ 10 లోగా దరఖాస్తు చేసుకోవాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలు అయిన గ్రూప్-1, 2, 3 , గ్రూప్-4 పరీక్షలు, అలాగే పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్, పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ) అభ్యర్థులు తమ దరఖాస్తులను వి.వెంకటాయపాలెం లో గల కలెక్టరేట్ భవన సముదాయములో రెండవ అంతస్తు ఎస్-29 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో నవంబర్ 10 వ తేదీ వరకు సమర్పించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 9704003002 ను సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎలక్టోరల్ క్లబ్ పోటీల్లో సాయి మెరిట్ విద్యార్థుల ప్రభంజనం

క్విజ్, వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతులు కైవసం..

ప్రతిభ చాటిన సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు

ముదిగొండ నవంబర్ 7(ప్రజా జ్యోతి) విద్యార్థుల్లో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల విధానంపై అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముదిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలక్టోరల్ క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన రెండు విభాగాల్లోనూ ప్రథమ బహుమతులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.మండల తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి డి. రమణయ్య ఎస్ఏ తెలుగు దేవయ్య పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని 13 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పౌరుల బాధ్యతలు తదితర అంశాలపై విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

క్విజ్‌లో షేక్ సనకు ప్రథమ బహుమతి

పాఠశాల స్థాయి క్విజ్ పోటీలో కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్‌కు చెందిన షేక్ సన ప్రథమ బహుమతి సాధించి ప్రతిభ చాటారు. జెడ్పీహెచ్ఎస్ పమ్మికి చెందిన టి. అభిరామ్ ద్వితీయ బహుమతి పొందారు. అలాగే వ్యాసరచన పోటీలో సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థిని టి. నిషిత ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, పమ్మి పాఠశాలకు చెందిన పి. కావ్యశ్రీ ద్వితీయ బహుమతి సాధించారు. ఒకే పాఠశాలకు చెందిన షేక్ సన, టి. నిషిత వేర్వేరు విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించడం విశేషం. మండలం లోని 13 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న పోటీల్లో సాయి మెరిట్ విద్యార్థులు మొదటి స్థానాల్లో నిలవడం పాఠశాల ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. క్విజ్‌లో విషయ పరిజ్ఞానాన్ని, వ్యాసరచనలో తమ ఆలోచనా శక్తిని ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

కళాశాల స్థాయి పోటీల్లోనూ విజేతలు

కళాశాల స్థాయి క్విజ్ పోటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,



ముదిగొండకు చెందిన పి. దేవిశ్రీ ప్రథమ బహుమతి సాధించగా, అంజలి ద్వితీయ బహుమతి పొందారు. వ్యాసరచన పోటీలో అదే కళాశాలకు చెందిన డి. మానస ప్రథమ స్థానంలో నిలవగా, న్యూ లక్ష్మీపురం కేజీబీవీకి చెందిన సిహెచ్. మానస ద్వితీయ బహుమతి సాధించారు.

విద్యార్థుల విజయంపై కరస్పాండెంట్ హర్షం.

సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు రెండు విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించడంపై పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి విజ్ఞాన పోటీల్లోనూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీపీఓలు డి. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు. మొత్తంగా ఎలక్టోరల్ క్లబ్ పోటీల్లో సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు రెండు ప్రథమ బహుమతులు సాధించడం మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చదువుతో పాటు విజ్ఞాన, వ్యాసరచన పోటీల్లోనూ ముందంజలో ఉంటూ సాయి మెరిట్ విద్యార్థులు తమ విజయ పరంపరను కొనసాగిస్తున్నారు.

హామీలు విస్మరించిన కేంద్ర, రాష్ట్ర పాలకులు.

అమరవీరుల సంస్మరణ సభలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.

కారేపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులు అధికారం కోసం ప్రజలకు హామీలు ఇచ్చి వాటి అమలును విస్మరించాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, గుమ్మడి నర్సయ్య విమర్శించారు. మాస్‌లైన్ ఆధ్వర్యంలో సింగరేణి మండల పరిధిలోని టేకులగూడెం లో శనివారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. టేకులగూడెం గ్రామానికి చెందిన అమరవీరులు స్వర్ణపాక లక్ష్మీనరసింహ, పాయం లక్ష్మీనారాయణ స్తపాల వద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ దేశంలో పేదలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. . భారత విప్లవోద్యమ చరిత్రలో వందలాది, వేలాది మంది కమ్యూనిస్టు విప్లవకారులు ప్రజల హక్కుల కోసం, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.



అమరవీరుల పోరాట స్ఫూర్తితో నూతన ప్రజాస్వామిక సమాజ సాధన లక్ష్యంగా విశాల ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయాలని, ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్, టీయుసీఐ సంయుక్త మండల కార్యదర్శి ధరావత్ సక్రు, నాయకులు కొలిసెలం శ్రీను, స్వర్ణపాక అనసూర్య, రామారావు, గుమ్మడి ఎర్రయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండగ వేడుకలు.



కారేపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి: సింగరేణి మండలంలోని రావొజితండా గ్రామంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో నిర్మాణాలు పూర్తయి గృహప్రవేశాలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందరూ ఇంటికి ఇందిరమ్మ దీపావళి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో, రావొజితండా గ్రామ సర్పంచ్ భూక్యా బాలు, పంచాయతీ కార్యదర్శి కె. అనిల్ కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కత్తులు, గొడ్డళ్ళతో విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసు నమోదు ఏసీపీ టాస్క్ ఫోర్స్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి కత్తులు, గొడ్డళ్ళతో విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న .. ఇద్దరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.ఖమ్మం నగరం పంపింగ్ వెల్ రోడ్డు ప్రాంతానికి చెందిన దొడ్ల చరణ్, దమళ్ళ సూర్య పైచట్టపరమైన చర్యల నిమిత్తం త్రీ టౌన్ పోలీసులు అప్పగించామన్నారు.బహిరంగ ప్రదేశాల్లో పదునైన ఆయుధాలతో విన్యాసాలు చేస్తూ వాటి ద్వారా ఇతరులను భయభ్రాంతులకు గురిచేయడం,సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం వాటిని ప్రచారం చేయడం చట్టవిరుద్ధమైన చర్యలకు దారితీస్తుందని తెలిపారు. ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసుశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని, యువత ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని,శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

టేకులపల్లి కేసీఆర్ టవర్ డబుల్ బెడ్‌రూమ్ పరిధిలో దీపావళి వేడుకలు జాగ్రత్తలు పాటించాలని స్థానికుల విజ్ఞప్తి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం నగరం పరిధిలోని టేకులపల్లి కేసీఆర్ టవర్ డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో దీపావళి పండుగ సందడి ప్రారంభమైంది.?ఈ శుభసమయంలో టవర్ల నివాసితులు పండుగను ఎంతో సంతోషంగా,ఉత్సాహంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు.అయితే, టవర్ల ఆవరణలో బాంబులు, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు పరస్పరం కోరుకుంటున్నారు.కాలనీలో చిన్న పిల్లలు, వయోవృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు అధిక సంఖ్యలో నివసిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు.టపాసులు కాల్చేటప్పుడు చిన్న పిల్లలకు, పెద్దలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా బాధ్యతాయు తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ముఖ్యంగా అపార్ట్‌మెంట్ కారిడార్లు, ఇళ్ల కిటికీల దగ్గర మరియు వాహనాల సమీపంలో బాంబులు కాల్చవద్దని స్పష్టం చేస్తున్నారు.పిల్లలు బాంబులు కాల్చే సమయంలో ఖచ్చితంగా పెద్దల పర్యవేక్షణ ఉండాలని టవర్ నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రమాదకరమైన, ఎక్కువ శబ్దం చేసే బాంబులకు దూరంగా ఉంటూ రక్షణ చర్యలు పాటించాలని కోరుతున్నారు.ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నీటి బకెట్లు, ఇసుకను సిద్ధంగా ఉంచుకోవాలని కాలనీ సంఘం ప్రతినిధులు సూచించారు.పండుగ వేళ అందరూ సురక్షితంగా, ఆనందంగా గడపాలనేదే తమ ముఖ్య ఉద్దేశమని స్థానికులు తెలియజేశారు. ఇదే క్రమంలో కాలనీవాసులు పోలీసు యంత్రాం గానికి ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేయడం జరిగింది.నేడు ఉదయం పోలీసు అధికా రులు కేసీఆర్ టవర్ డబుల్ బెడ్‌రూమ్ ప్రాంగణాన్ని సందర్శిం చాలని కోరుతున్నారు.కాలనీలో ధ్వని కాలుష్యం, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసు శాఖ తరఫున కొన్ని హెచ్చరి కలు, మార్గదర్శకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిబంధనలకు లోబడి టపాసులు



కాల్చుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అడుగుతున్నారు. కాలనీ ప్రజల భద్రత దృష్ట్యా ముందస్తుగా పోలీసు పెట్రోలింగ్, పర్యవేక్షణ పెంచాలని కోరారు. పోలీసుల సూచనలు మరియు ఆదేశాలు ఉంటే ప్రజలందరూ నిబంధనలను కచ్చితంగా పాటిస్తారని భావిస్తున్నారు.పండుగ సమయంలో ఎలాంటి అసౌకర్యం లేదా ఘర్షణలు జరగకుండా ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు. కనుక సంబంధిత పోలీసు అధికారులు వెంటనే స్పందించి కేసీఆర్ టవర్ వద్ద తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.నిబంధనలు పాటిస్తూ, పర్యావర ణానికి, ఇతరులకు హాని కలగకుండా అందరూ ఆనందంగా దీపావళి జరుపుకోవాలని టేకులపల్లి కేసీఆర్ టవర్ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

తల్లిని కోల్పోయిన కవల చిన్నారులకు యువసేన ఆర్థిక భరోసా

పిల్లల పోషణకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేత

తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి నవంబర్ 07: తల్లి మరణంతో పుట్టిన వెంటనే మాతృప్రేమకు దూరమైన కవల ఆడపిల్లలకు రాజారం కందాల యువసేన నాయకులు ఆర్థిక చేయూతనం





దించారు. చిన్నారుల పోషణ నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన కొండ్రు ప్రసాద్, భవాని దంపతులకు ఒకే కాన్పులో ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. అయితే పిల్లలు జన్మించిన వెంటనే తల్లి భవాని అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ చిన్నారులు తల్లి ప్రేమకు దూరమయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రసాద్ కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు చిన్నారులను పోషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడే పుట్టిన బిడ్డల ఆలనాపాలనా కోసం ఆయన పడుతున్న ఇబ్బందుల గురించి పత్రికల్లో వచ్చిన కథనాలు పలువురిని కదిలించాయి. ఈ విషయం తెలుసుకున్న రాజారం కందాల యువసేన నాయకులు స్పందించి చిన్నారుల భవిష్యత్తు, పోషణకు తమవంతు సహాయం అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రూ.20 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సహాయం అందించిన యువసేన నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాల క్రాంతికుమార్, రాజారం, రఘునాథపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణగౌడ్, గౌని మల్లయ్య, రాజారం గ్రామ నాయకులు ఏనుగు సురేందర్‌రెడ్డి, సామ అశోక్‌రెడ్డి, లింగారెడ్డి, దయాకర్‌రెడ్డి, పేర్ల నాగయ్య, నరేష్, తిరుమలరెడ్డి రవీందర్‌రెడ్డి, కొప్పుల రవీందర్‌రెడ్డి, జంపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఆర్ఎస్ఐగా వీరభద్రం, ఐటి కోర్ టీమ్ కు మౌనిక బాధ్యతలు స్వీకరణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ విధులు నిర్వహించేందుకు రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గా బి. వీరభద్రం శనివారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిదంగా ఐటి కోర్ టీమ్ విభాగనికి ఆర్ఎస్ఐ మౌనిక బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో జానకీపురం విద్యార్థినికి కాంస్య పతకం

అభినందించిన పాఠశాల సిబ్బంది



బోనకల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): 70వ తెలంగాణ రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో ఎస్‌సీసీఎల్ గోదావరిఖని క్రీడా మైదానంలో నవంబర్ 5వ తేదీ నుండి నిర్వహించిన అండర్-17 బాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో మండల పరిధిలో ని జానకీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జి. ఉషశ్రీ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించింది. ఈ పోటీల్లో ఉషశ్రీ ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలికల జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించడం పట్ల జానకీపురం పాఠశాల ప్రధానోపాధ్యా యు రాలు ముంతాజ్ ఖాతూమ్, కాంతారావు,రత్నకుమార్ ,రామా రావు, ఉపాధ్యాయబృందం హర్షం వ్యక్తం చేస్తూ ఉషశ్రీని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బాలికల జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్. హర్షితను కూడా ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థినులు రాణించడం జానకీపురం ప్రభుత్వ పాఠశాలకు గర్వకారణమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

బాణసంచా దుకాణాలకు అధికారుల నిబంధనలు ఏమాయే.?

అనుమతులు ఒకచోట – బాణాసంచా దుకాణాలు మరొక చోట

విధించిన నిబంధనలను అధికారులే తుంగలో తొక్కుతారా.?

సమాచారం అందించిన ఏమి చేయలేని సంబంధిత అధికారులు

అధికారులపై ఆగ్రహిస్తున్న మండల ప్రజలు

బోనకల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాలకు అధికారులు ఇచ్చిన నిబంధనలు ఏమాయే.? అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మధిర ఫైర్ స్టేషన్, బోనకల్ మండల అధికారులు మీరు విధించిన నిబంధనలను మీరే తుంగలో తొక్కుతారా అంటూ మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీపావళి సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో కొన్ని బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం దుకాణాలు ఏర్పాటు చేసిన యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నిబంధనల ప్రకారం బాణసంచా దుకాణ యజమానులు సర్వే నంబర్లు చూపించి అనుమతులు మాత్రం తీసుకున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ సమస్య ఇక్కడ నుంచే ప్రారంభం అయింది. మండల కేంద్రంతో పాటు రావినూతలలోనూ కొన్ని బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేశారు. అనుమతులు తీసుకున్నది ఒకచోట బాణా సంచా దుకాణం ను మాత్రం మరోచోట నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ విధంగా బాణసంచా దుకాణాలు ఎవరికి వారే అనుమతులు ఇచ్చినచోట ఏర్పాటు చేయకుండా కొంతమంది ప్రభుత్వ స్థలాల్లోనూ ఇష్టానుసారంగా ఏర్పాటు చేశారు. అలా చేసుకున్నప్పుడు అధికారుల అనుమతులు ఎందుకు అంటూ మండల ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఎవరిష్టం వచ్చిన చోట వారు బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఏమి చేయలేని వారిగా ఉండిపోవటం విశేషం. ఒకవైపు అధికారులే నిబంధనలు పాటించాలని పత్రికా ప్రకటనలు ఇచ్చారు. ఇచ్చిన ప్రకటనకు నిబంధనలు పాటించకుండా మరొకవైపు ఆ ప్రకటనలను సంబంధిత అధికారులు అమలు చేయకపోవడం మరో విశేషం. దీనిపై ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించిన కనీసం స్పందించకపోవడం గమన్నారుహం. దీనితో బాణా సంచా దుకాణ యజమానులు మమ్ములను ఎవరు ఏమి చేయరులే అన్నట్లుగా ఉన్నారు. ఒకవేళ జరగరాని సంఘటన జరిగి ఏదైనా ప్రాణ, ఆస్తి నష్టం సంభవిస్తే దానికి బాధ్యులు ఎవరని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిబంధనలను పాటిస్తారా లేదా వేచి చూడాలి.?

బాంబులతో చెలగాటం.. ప్రజల ప్రాణాలు గాల్లోకి!

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తమవుతున్నాయి.

బాంబుల వ్యాపారమా.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

క్రాకర్స్ దుకాణాల్లో తప్పనిసరిగా ఉండాల్సిన అగ్నిమాపక పరికరాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యాలు, ఇతర రక్షణ ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎలాంటి ప్రమాద నివారణ ఏర్పాట్లు కనిపించకుండా బాణసంచా విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి నిప్పురవ్వ పడినా భారీ అగ్నిప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



జీఎస్టీ బిల్లులు ఎక్కడ? పన్నుల లెక్కలు ఏమిటి?

లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు వ్యాపారం జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి విక్రయానికి జీఎస్టీ బిల్లులు జారీ చేస్తున్నారా? ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నారా? అన్న అంశాలపై వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. బిల్లులు లేకుండా విక్రయాలు జరుగుతున్నాయనే అనుమానాలపైనా స్పష్టత ఇవ్వాలి.

అనుమతులు ఎవరిచ్చారు? పర్యవేక్షణ ఎక్కడ?

బాణసంచా విక్రయాలకు అవసరమైన లైసెన్సులు, సంబంధిత శాఖల అనుమతులు లేకుండా వ్యాపారం సాగుతోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఎన్ని దుకాణాలకు అనుమతులు ఇచ్చారు? వాటి నిర్వహణపై ఎవరు పర్యవేక్షిస్తున్నారు? లక్షలాది రూపాయల పెట్టుబడితో సాగుతున్న ఈ వ్యాపారానికి భద్రతా తనిఖీలు నిర్వహించారా? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

పండుగ అయిపోయాక తనిఖీలా? ప్రమాదం జరిగాక స్పందిస్తారా?

పండుగ ముగిసిన తర్వాత అధికారులు తనిఖీల పేరుతో హడావుడి చేయడం కంటే, ప్రమాదం జరగకముందే అప్రమత్తం కావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిన తర్వాత స్పందించడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా జిల్లా అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి కల్లూరులోని క్రాకర్స్ దుకాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. లైసెన్సులు, జీఎస్టీ బిల్లులు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

వ్యాపారుల లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టాలా?

ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొంటారా? లేక ఏదైనా ఘోరం జరిగాకే స్పందిస్తారా? అన్నది కల్లూరు ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్న!

ఏదులాపురం మున్సిపాలిటీలో కోతుల నివారణ కార్యక్రమం ప్రారంభం...



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద నివారణకు శనివారం 13వ వార్డు లో కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలోని మొత్తం 32 వార్డుల్లో కోతులను పట్టుకుని, వాటిని సురక్షితంగా అడవుల్లో వదిలిపెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం 13వ వార్డులో కోతుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వార్డులో కోతుల బెడదతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావుకు 13వ వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కాశి పోయిన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు, సోమ సత్యనారాయణ, 13వ వార్డు ఇంచార్జ్ గోగుల శ్రీనివాసరావు, కార్యదర్శి గంగిశెట్టి కొండలరావు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అండర్-19 కరాటే ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన రిషి రామ్ నాయక్‌కు ఏ ఐ ఎస్ ఏ ఆధ్వర్యంలో ఘన సన్మానం!



ఏ ఐ ఎస్ ఏ ఆధ్వర్యంలో అండర్-19 కరాటే ఛాంపియన్ షిప్‌కు ఎంపికైన రిషి రామ్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఏ జిల్లా కార్యదర్శి బెజవాడ సాయి శేషు శాలువా కప్పి రిషి రామ్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఏ ఐ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్, కరాటే మాస్టర్ బాలకృష్ణ, కళాశాల నాయకులు నాగుల్ మీరా, మోహన్ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రిక్షా కార్మికుడు యేసు మృతి

నివాళులర్పించిన బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ

బోనకల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని హరిజనవాడ కు చెందిన రిక్షా కార్మికుడు అంతోటి ఏసు (56) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ వారి స్వగృహానికి వెళ్లి ఏసు మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కొండా మాట్లాడుతూ... యేసు ఆకస్మిక మరణం చాలా బాధాకరమని అన్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఆప్యాయతగా పలకరించే వ్యక్తి యేసు అని , అటువంటి వ్యక్తి హఠాన్మరణం చాలా బాధాకరమని అన్నారు. తనకు వయసులో పెద్దవాడైన తన పలకరింపులో తనను గౌరవంగా పిలిచేవాడని అలాంటి వ్యక్తి ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం తనను కన్నీటి పర్వతం చేసిందన్నారు. అనంతరం



తన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో పంచాయతీ పాలకవర్గ సభ్యుడు 1 వ వార్డు మెంబర్ మరి ఇది శేషు, బిఆర్ఎస్ నాయకులు తేళ్లూరి రమేష్, మరీదు శివ, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద నాగరాజు, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

ఏడువారాలు వాడపల్లి వెంకటేశ్వర స్వామిని

దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయి..

స్వాములు వరగాని శ్రీనివాస్, అనుముల మనోహర్ రెడ్డి..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : కోనసీమ జిల్లా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం ఎంతో మహిమాన్వితమైనదని, భక్తిశ్రద్ధలతో వరుసగా ఏడు వారాలు స్వామివారిని దర్శించుకుంటే భక్తుల కోరికలు నెరవేరుతాయని పొన్నెకల్లు గ్రామానికి చెందిన స్వాములు వరగాని శ్రీనివాస్, ముత్తగూడెం గ్రామానికి చెందిన స్వాములు అనుముల మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం కోనసీమ జిల్లా వాడపల్లిలో కొలువుదీరిన ఏడువారాల వెంకటేశ్వర స్వామివారిని వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో భక్తితో ప్రార్థనలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి క్షేత్రం భక్తులకు ఎంతో విశిష్టమైనదని తెలిపారు. స్వామివారిని ఏడు వారాల పాటు నియమనిష్ఠలతో దర్శించుకోవడం ద్వారా మనసులోని కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని పేర్కొన్నారు. స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.



వాడపల్లి స్వామివారి దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను, మనోధైర్యాన్ని కలిగిస్తుందని, ప్రతి ఒక్కరూ భక్తిభావంతో స్వామివారిని దర్శించుకోవాలని వారు సూచించారు. స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.

ఖమ్మం జిల్లా టి ఎన్ జి ఓ ఎస్ జేఏసీ నాయకులను

కలిసిన సాంస్కృతిక సారథి ఖమ్మం జిల్లా కమిటీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎంప్లాయిస్ అసోసియేషన్ ను చేర్పించుటకై ఖమ్మం జిల్లా టి ఎస్ ఎస్ అధ్యక్షులు పాగి వెంకన్న ప్రధాన కార్యదర్శి బొమ్మెర ముత్యం ఆధ్వర్యంలో జేఏసీ చైర్మన్ టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ని జేఏసీ లో చేర్పించుట కొరకై మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది ఇట్టి విషయంపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాలికి బలపం కట్టుకొని, తెలంగాణ ఆకాంక్షను ప్రతి పల్లె పల్లెకి తమ కళారూపాల ద్వారా తీసుకెళ్లి చైతన్య పరిచిన ఉద్యమ కళాకారులు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న కళాకారులు మీరు కావున టీఎన్జీవోస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారంగా జేఏసీలో కలుపుకుంటామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ జిల్లా కమిటీ సలహాదారులు మిమిక్రీ సుధాకర్ రావు,ఉపాధ్యక్షులు పరకాల అజయ్,సహాయ కార్యదర్శి నకిరి కంటి



వెంకట్, కోశాధికారి చాపలమడుగు కోటేశ్వరరావు టీఎన్జీవో నాయకులు జైపాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ ,శ్రీకాంత్, బుర్రి వెంకటేశ్వర్లు,తదితర నాయకులు తో పాటు,టిఎస్ఎస్ కళాకారులు కాలకట్ట జాన్,వెంగళ కుమారి,మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ,పమ్మి రవి,తదితరులు కలవడం జరిగింది.

సిపిఐ నాయకురాలు పులుసూరి రంగమ్మ మృతి.



కారేపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం బాజుమల్లాయగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడి విశ్రాంతి ఉద్యోగి, సిపిఐ గ్రామ శాఖ సభ్యురాలు కామ్రేడ్ పుసులూరి రంగమ్మ శనివారం అనారోగ్యంతో మరణించినారు. ఆమె పార్థివదేహంపై సర్పంచ్ కోరం కోటమ్మ, రాష్ట్ర సమితి సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబాబు, రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతా దేవి, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, నాయకులు భాగం వెంకటేశ్వర్లు, ముత్తినేని మోహన్ రావు, కట్టి కోలా వెంకటేశ్వర్లు, దాసరి కరుణాకర్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ రంగమ్మ మృతి పార్టీకి తీరని లోటని, ఆమె ఆశయాలు సాధించడమే చేయటమే మనము ఆమెకిచ్చే ఘన నివాళులని వారు పేర్కొన్నారు.

దీపావళి పండుగ ప్రతి ఇంటా ఆనందాల కాంతులు విరజిమ్మాలి.

కారేపల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి : చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన



వెలుగులు నింపాలని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదేపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు . దీపావళి పండుగను పురస్కరించుకుని శనివారం సింగరేణి మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలోని ప్రజలకు, సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో దీపావళికి విశిష్టమైన స్థానం ఉందన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, నిరాశపై ఆశ సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో నూతన గృహంలో దీపావళి పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు.

పేద విద్యార్థులు అంటే నాకు ప్రాణం

రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్

మరోసారి మానవత్వం చాటుకున్న వజీర్

రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 105 స్టీల్ గ్లాసుల పంపిణీ

మంచితనానికి మారుపేరుగా నిలిచిన షేక్ వజీర్



బోనకల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులు అంటే తనకు ప్రాణం అని రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ అన్నారు. సమాజ సేవే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు. మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. మండల పరిధిలోని రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం కోసం 105 స్టీల్ గ్లాసులను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా షేక్ వజీర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉదయం అల్పాహార సమయంలో రాగి జావ, పాలు తాగేందుకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఈ గ్లాసులను అందించినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధతో తను ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ఇంకా ముందు ముందు విద్యార్థుల కోసం తన ప్రాణం ఉన్నంతవరకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య, ఎస్.కె. వజీర్ సేవలను కొనియాడుతూ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలే ఆయనకు గుర్తింపు: రావినూతల గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధి, విద్య, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో ఎప్పటికప్పుడు తన వంతు సహకారం అందిస్తూ ఎస్.కె. వజీర్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారనీ, అవసరం ఎక్కడ కనిపించినా స్పందిస్తూ పాఠశాలలు, విద్యార్థులు, పేద కుటుంబాల కోసం సహాయం అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తున్నారని అన్నారు. రావినూతల పాఠశాలకు స్టీల్ గ్లాసుల విరాళం అందించడం కూడా అదే సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పదవిలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా, పదవి అనంతరం కూడా ప్రజా సేవను కొనసాగిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆయనలాంటి దాతలు ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అంటున్నారు.

2026-27 చెరకు క్రషింగ్ సీజన్‌కు మధుకాన్ షుగర్స్ చెరకు మద్దతు ధర టన్నుకు రూ.3,800లు చెల్లింపు

16వ తేదీన చెరకు క్రషింగ్ ప్రారంభం ముహూర్తం

-మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య వెల్లడి



నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రజా జ్యోతి : 2026-27 చెరకు క్రషింగ్ సీజన్ కు గాను మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ కి చెరకు సరఫరా చేసే రైతులకు చెరకు మద్దతు ధరను టన్నుకు రూ.3,800లు చెల్లించనున్నట్లు ఆ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన చెరకు ధర ప్రకారం టన్ను చెరకు ధర రూ. రూ.3,382.92లు, మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యం ప్రకటించిన అదనపు ధర రూ.207.08లు, 2025-26 చెరకు నాటు సీజన్ లో మొక్క, పిలక తోటలకు ఇచ్చే రాయితీ కలుపుకొని టన్నుకు సగటు ధర రూ.210.00లు మొత్తాన్ని కలుపుకుని 2026-27 చెరకు క్రషింగ్ సీజన్ కు కర్మాగారానికి సరఫరా చేసే టన్ను చెరకు ధరను రూ.3,800లుగా ప్రకటించారు. శనివారం రాజేశ్వరపురం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫ్యాక్టరీ నందు చెరకు రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మధుకాన్ షుగర్స్ కర్మాగారానికి తక్కువ మొత్తంలో చెరకు గానుగకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ రైతుల కష్టసుఖాలు తమకు తెలుసునని, తాము కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామని తెలిపారు. రైతు సోదరులందరూ యాజమాన్యానికి సహకరిస్తూ అధిక విస్తీర్ణంలో చెరకు సాగు చేసి, కర్మాగారానికి అధిక మొత్తంలో చెరకు సరఫరా చేయాలని ఆయన కోరారు. అలాగే, 2026-27 సంవత్సరంకు సంబంధించి చెరకు క్రషింగ్ సీజన్ ను 2026 నవంబర్ 16వ తేదీన ప్రారంభించేందుకు ముహూర్తం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 2026 నవంబర్ 19వ తేదీ నుంచి ఫ్యాక్టరీ చెరకు గానుగ ప్రారంభించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. చెరకు రైతులు అందరూ ఫ్యాక్టరీ యాజమాన్యానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మధుకాన్ షుగర్స్ ఏ.వి.పి కోటయ్య, డీజీఎం (కెన్) అప్పారావు, ఏజిఎం (హెచ్.ఆర్) నరేష్, సిడిసి మాజీ చైర్మన్ యాసా విష్ణువర్ధన్ రెడ్డి, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, చెరకు రైతులు నెల్లూరి భద్రయ్య, సూరపనేని రామకృష్ణ, తలశిల గోపాలరావు, చింతనిప్పు సైదులు, చాగంటి మధుసూదనరావు, దండా నరసింహారావు, బోనగిరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

టి వనం కస్టమర్లు, బంధుమిత్రులకు దీపావళి శుభాకాంక్షలు

ప్రొప్రైటర్ పి. నరేష్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి టి వనం కుటుంబ సభ్యులకు, ప్రియమైన కస్టమర్లకు,బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ టి వనం ప్రొప్రైటర్ పి.నరేష్ దీపావళి పర్వదిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతీ ఒక్కరి జీవితంలో అజ్ఞానమనే చీకట్లను తొలగించి, జ్ఞానపు దీపాలను, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. లక్ష్మీదేవి దివ్యమైన కృపాకటాక్షాలతో ప్రతీ ఇంటా సిరిసంపదలు తులతూగాలని, అందరి వ్యాపారాలు, కుటుంబాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ ఆశాజ్యోతులు వెలగాలని కోరుకున్నారు.?టి వనం సంస్థ అభివృద్ధిలో భాగస్వాములై, నిరంతరం మద్దతుగా నిలుస్తున్న కస్టమర్లకు,శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు,ధన్యవాదాలు తెలియజేశారు

చెరువుమాధారం చెరువు ను పరిశీలించిన ఇరిగేషన్ సీఈ వాసంతి.

డీ.వీ.ఆర్.రెగ్యూలేటర్ కు రూ.2.7 కోట్ల తో ప్రతిపాధనలు.



నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రజా జ్యోతి: మండలం లోని చెరువుమాధారం చెరువు ను నీటిపారుదల శాఖ సీ.ఈ. వాసంతి శనివారం పరిశీలించారు. చెరువు నీటి సామర్థ్యం కెపాసిటి, నిల్వలు ఇతరత్రా అంశాల పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. చెరువు వద్ద ఉన్న దేవినేని వెంకటరమణ కెనాల్ (డీ.వీ.ఆర్.) కెనాల్ రెగ్యూలేటర్ శిధిలావస్థలో ఉండి.. నీరంతా వృధాగా పోతుండటంతో ఇటీవల పలు పత్రికలలో ప్రచురించిన విషయం విధిత మే. రెగ్యూలేటర్ ను పరిశీలించారు. నూతనంగా రెగ్యూలేటర్ నిర్మాణం కు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెగ్యూలేటర్ తో పాటు కాలువ పటిష్టత ఇతరత్రా కలిపి . దాదాపు రూ.2.7 కోట్ల ప్రతిపాధనలు సిద్ధం చేశారు. అనంతరం మంగాపురంతండా లో మేజర్ కాలువ పై ఉన్న బ్రిడ్జి శిధిలావసకు చేరటంతో ప్రమాదం పొంచి ఉందని...కొత్త బ్రిడ్జి ని మంజూరు చేయించాలని సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి లు సీఈ కి వినతి పత్రం ను అందించారు. సీఈ కాలువ పై బ్రిడ్జిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈఈ పొట్టయ్య, కె.దీక్షత, ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

శ్రీ కూరుపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రజలందరికీ శ్రీ కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తరపున హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు. ఈ దివ్యమైన కాంతుల పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తున్నాము. సమాజంలో ప్రతి ఇంటా ఆనందాలు, ఉత్సవాలు ఉప్పొంగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. చీకట్లను పారద్రోలి వెలుగులను నింపే దీపావళి పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆశిస్తున్నాము. శ్రీ కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ప్రజలకు ఈ ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పండుగ వేళ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేలా, పర్యావరణహితమైన దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. బాణాసంచా కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటించాలి. కంటికి, చర్మానికి ప్రమాదం కలగకుండా సురక్షితమైన పద్ధతుల్లో పండుగను ఆస్వాదించాలి. అత్యవసర వైద్య సహాయం కోసం మా హాస్పిటల్ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని తెలియజేస్తున్నాము. శ్రీ కూరుపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్లప్పుడూ ప్రజా ఆరోగ్యం మరియు సంక్షేమానికి కట్టుబడి ఉంది. అధునాతన వైద్య సేవలతో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమే మా ముఖ్య లక్ష్యం. ఈ పండుగ సమాజంలో మైత్రి, సోదరభావం మరియు ఐక్యతను మరింత పెంపొందించాలి. నిరుపేదలు, బాధితుల జీవితాల్లో కూడా ఈ పండుగ వెలుగులు నింపాలని కోరుకుంటున్నాము. పండుగ సంతోషాలను తోటివారితో పంచుకుంటూ అందరి ముఖాల్లో చిరునవ్వులు నింపాలి. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నాము. సురక్షితమైన మరియు ఆనందకరమైన వాతావరణంలో దీపావళి జరుపుకోవడమే నిజమైన వేడుక. ప్రజలందరికీ మరోసారి దివ్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ పండుగ అందరి జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని, విజయాన్ని నింపాలని శ్రీ కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఆశిస్తోంది.

పట్టభద్రుల ఓట్ల నమోదులో దేవభక్తుని కిషోర్ బాబు ముందంజ

8వ డివిజన్‌లో శభాష్ అనిపించిన ఓటర్ల నమోదు ప్రక్రియ.. ఏకంగా 403 ఓట్లు పూర్తి

ఇంటింటికీ తిరిగి యువ గ్రాడ్యుయేట్లను కలిసిన కిషోర్ బాబు బృందం

జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యులకు ఫారాల అందజేత



ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 7 రానున్న ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మార్గదర్శకంలో, ఖానాపురం హవేలీ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ సూచనలతో నగరంలోని 8వ డివిజన్‌లో చేపట్టిన ఓట్ల నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. స్థానిక బీఆర్ఎస్ ముఖ్య నేత, ఎమ్మెల్సీ ఓట్ల నమోదు 8వ డివిజన్ ఇన్చార్జి దేవభక్తుని కిషోర్ బాబు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతూ, డివిజన్ పరిధిలో ఇప్పటివరకు ఏకంగా 403 గ్రాడ్యుయేట్ ఓట్లను నమోదు చేయించి పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.

యువ గ్రాడ్యుయేట్లను చేర్పించడంలో ప్రత్యేక చొరవ..

డివిజన్‌లోని ప్రతి వీధిని జల్లెడ పడుతూ అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించడంలో కిషోర్ బాబు విశేష కృషి చేశారు. గోపాలపురం, ఎల్బీ నగర్ ప్రాంతాల్లో వాంకుడోత్ సురేష్ నేతృత్వంలో, వైఎస్సార్ కాలనీలో కందాల వీరేందర్ గౌడ్, బాలపేటలో మందనపు నరేష్ సారథ్యంలో టీమ్‌లను ఏర్పాటు చేసుకుని విస్తృతంగా తిరిగారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొన్న పాత ఓటర్లను నేరుగా కలవడమే కాకుండా, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న నూతన గ్రాడ్యుయేట్లను గుర్తించి వారిని ఓటరు జాబితాలో చేర్పించడంలో కిషోర్ బాబు కీలక పాత్ర పోషించారు. చదువుకున్న యువతకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ స్వయంగా దరఖాస్తులు పూర్తి చేయించారు.

పార్టీ కార్యాలయంలో ఫారాల అందజేత..

డివిజన్ వ్యాప్తంగా సేకరించిన 403 ఎన్‌రోల్‌మెంట్ ఫారాలను జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌కు, అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి తరపున ఖానాపురం హవేలీ కో-ఆర్డినేటర్ బొల్లికొండ కార్తీక్‌కు దేవభక్తుని కిషోర్ బాబు బృందం లాంఛనంగా అందజేశారు. ఇంత పెద్ద ఎత్తున స్వల్ప వ్యవధిలోనే బాధ్యతాయుతంగా ఓట్లు నమోదు చేయించి ముందువరుసలో నిలిచినందుకు కిషోర్ బాబును పార్టీ ముఖ్య నేతలు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కిషోర్ బాబుతో పాటు డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బానోత్ శివ, ఎస్‌కే రహీం, వడ్రనపు శ్రీనివాసరావు, రెంటపల్లి రమేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పమ్మి రమేష్, పలిమేల ప్రవీణ్, అజ్మీరా గాంధీ, ఎస్‌కే ఈసబ్ తదితరులు పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేశారు. కిషోర్ బాబు చొరవతో డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి పట్టభద్రుల నుంచి భారీ మద్దతు లభిస్తోంది.

సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా 'దీపావళి' వేడుకలు



ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్ :7 :సర్వజ్ఞ పాఠశాలలో 'దీపావళి' పండుగ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకున్నారు. వర్ణరంజితమైన ముగ్గులు, సాంప్రదాయ వస్త్రధారణలు, తీపి మిఠాయిల పంపిణీతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ శ్రీ =.ఎ. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ -- "దీపావళి అంటే కేవలం వెలుగుల పండుగ మాత్రమే కాదు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. విద్యార్థులు తమ జీవితంలో అజ్ఞానమనే చీకట్లను పారద్రోలి, జ్ఞానమనే వెలుగులను నింపుకోవాలి. క్రమశిక్షణ, నిరంతర శ్రమ ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని సందేశాన్నిచ్చారు. పాఠశాల డైరెక్టర్ శ్రీమతి ఖ. నీలిమ మాట్లాడుతూ -- "మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను జరుపుకోవడం ఎంతో అభినందనీయం. విద్యార్థులందరూ పర్యావరణహిత (గ్రీన్) బాణాసంచా ఉపయోగిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సురక్షితంగా దీపావళిని జరుపుకోవాలి" అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు వేసిన రంగవల్లే (ముగ్గులు) అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరికీ తీపి మిఠాయిలు పంపిణీ చేశారు. చివరగా విద్యార్థులందరూ సురక్షితంగా తపాకాయలు కాల్చి, దీపావళి సంతోషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం (సిబ్బంది), విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

వేంసూరులో ఎమ్మార్పీస్ కమిటీ అధ్యక్షులు గా కంచర్ల శ్రీను



వేంసూరు నవంబర్ 7 ప్రజాజ్యోతి
కృష్ణ మాదిగ పిలుపు మేరకు వేంసూరు మండలం లో అన్ని గ్రామ కమిటీలు నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా శనివారం వేంసూర్ గ్రామంలో మూడు కమిటీలు వేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా కంచర్ల శ్రీను కార్యదర్శిగా కిన్నర రవి ఎం ఎస్ పి గ్రామ అధ్యక్షులుగా కిన్నర లాజరు కార్యదర్శులు గొల్లమూడి కృష్ణ ఎం ఎస్ ఎఫ్ గ్రామ అధ్యక్షులుగా పరగడుపు యశోదకృష్ణ కార్యదర్శిగా కిన్నర సాయి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఖమ్మం పార్టీ వేణు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వరావు మండల ఉపాధ్యక్షులు బొల్లె పోగు రాంబాబు జిల్లా నాయకులు కలపాల యేసు సుదిమల్ల ప్రసాదు కొండలరావు తదితరులు పాల్గొన్నారు

గ్రామాభివృద్ధి నిధులు.. పక్కదారి పడుతున్నాయా?

పాలేరు ఆర్.సీ నవంబర్07 ప్రజా జ్యోతి గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నాయి. అయితే కొన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నిధుల వినియోగం, పనుల నిర్వహణ, ఖర్చుల నమోదు తీరుపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. చిన్నచిన్న నిర్వహణ పనులకే వేల నుంచి లక్షల రూపాయల వరకు ఖర్చులు చూపిస్తుండటంతో ప్రజాధనం సద్వినియోగం అవుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ట్రాక్టర్ల మరమ్మతుల పేరుతో భారీ ఖర్చులా?

సాధారణంగా గ్రామ పంచాయతీలకు చెందిన ట్రాక్టర్లను గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఇతర పంచాయతీ అవసరాలకే వినియోగిస్తుంటారు. వ్యవసాయ పనులు, పొలం దుక్కులు దున్నడం, భారీ బరువులతో దూరప్రాంతాలకు ప్రయాణించడం వంటి పనులకు వీటిని ఉపయోగించరు. అలాంటప్పుడు తరచూ ట్రాక్టర్లు మరమ్మతులకు గురవుతున్నాయా? మరమ్మతుల పేరుతో ఏడాదిలో రెండు, మూడు పర్యాయాలు వేలాది రూపాయల ఖర్చులు చూపించాల్సిన అవసరం ఏమిటి? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అలాగే వేలాది రూపాయలు డీజిల్ ఖర్చులు చూపిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అనే అనుమానాలు బలపడుతున్నాయి..

వీధిలైట్ల బల్బులు తరచూ మారుతున్నాయా?

ఇంట్లో ఉపయోగించే సాధారణ బల్బులే ఆరు నెలల నుంచి ఏడాది వరకు పనిచేసే అవకాశం ఉన్నప్పుడు, గ్రామ పంచాయతీల్లో వీధిలైట్ల కోసం ప్రతి రెండు మూడు నెలలకోసారి వేలాది రూపాయల విలువైన బల్బుల కొనుగోళ్లు, మరమ్మతుల పేరుతో ఎంబీలు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిజంగానే అన్ని వీధిలైట్లు తరచూ పాడవుతున్నాయా? కొనుగోలు చేసిన బల్బులు ఎక్కడ అమర్చారు? వాటికి సంబంధించిన వివరాలు, బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపై పరిశీలన అవసరం. సాధారణంగా ఇంట్లో వంద రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన బల్బుకు ఏడాది వారంటీ ఉంటుంది .. అంటే ఈ ఏడాది లోపు బల్బు పాడైతే మరల కొత్త బల్బు ఇచ్చేలాగా ఉంటుంది. మరి ఇన్ని వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్న గ్రామపంచాయతీ వీధిలైట్లకు వారంటీలు గ్యారెంటీలు లేవా ఇలాంటి ప్రశ్నలు ఎన్నో ఉన్నాయి అనుమానాలు కూడా ఉన్నాయి.. కేవలం గ్రామపంచాయతీ నిధులను స్వాహా చేయటం కోసమే ఇలాంటి బిల్లులను ఎంబిలుగా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి..

మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నా జేసీబీలతో పనులా?

గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం మల్టీపర్పస్ వర్కర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల సాధారణంగా వారితో నిర్వహించగలిగే పనులకు సైతం జేసీబీలు, ఇతర యంత్రాలు, బయటి పనివారిని వినియోగించి లక్షల రూపాయల మేర ఖర్చులు నమోదు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నిజంగా యంత్రాలు అవసరమైన పనులేనా? పని పరిమాణానికి అనుగుణంగానే ఖర్చులు చూపించారా? అందుబాటులో ఉన్న సిబ్బందిని ఎందుకు వినియోగించడం లేదు? అన్నది అధికారుల పరిశీలనలో తేలాల్సి ఉంది.

పారిశుద్ధ్యం చేయకుండానే బ్లీచింగ్ ఖర్చులా?

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోయినా, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, చేల్లింపు పేరుతో వేలాది రూపాయల ఖర్చులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. వాస్తవంగా ఎంత బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేశారు? ఎక్కడ, ఎంత పరిమాణంలో వినియోగించారు? కొనుగోలు చేసిన సామగ్రి స్టాక్ వివరాలు, వినియోగ రికార్డులు ఉన్నాయా? అనే విషయాలపై విచారణ జరగాల్సి ఉంది.

డ్రైనేజీ పూడికతీత నుంచి చేతిపంపుల వరకు..

మరోవైపు సైడ్ డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగును తొలగించేందుకు లక్షల రూపాయల మేర ఎంబీలు నమోదు చేయడం, చేతిపంపుల ఏర్పాటు లేదా మరమ్మతుల పేరుతో భారీ మొత్తాలు చూపించడం వంటి అంశాలు కూడా చర్చనీయాంశంగా మారుతున్నాయి. వాస్తవంగా జరిగిన పనికి, రికార్డుల్లో నమోదైన కొలతలకు, చెల్లించిన బిల్లులకు మధ్య ఎంత వ్యత్యాసం ఉందో పరిశీలించాల్సిన అవసరం ఉంది. కొన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధుల మధ్య కుమ్మక్కు ఉందని, ఖర్చుల నమోదులో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ, పనుల తనిఖీలు, ఎంబీల ధ్రువీకరణ, బిల్లుల ఆమోదం ప్రక్రియపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రతి గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టాలి.

గ్రామ పంచాయతీల్లో గత కొన్నేళ్లుగా జరిగిన ఖర్చులపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. ట్రాక్టర్ల మరమ్మతుల రికార్డులు, ట్రాక్టర్ల మరమత్తులు, వీధిలైట్ల బల్బుల కొనుగోలు వివరాలు, బ్లీచింగ్ పౌడర్ స్టాక్ రిజిస్టర్లు, జేసీబీ వినియోగ బిల్లులు, మల్టీపర్పస్ వర్కర్ల హాజరు వివరాలు, డ్రైనేజీ పనుల ఎంబీలు, చేతిపంపుల ఖర్చులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులు నిజంగా అభివృద్ధి పనులకే వినియోగమవుతున్నాయా? లేక కాగితాలపైనే పనులు చూపించి ఖర్చుల పేరుతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయా? అన్నది తేల్చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ప్రజాధనం ప్రజల కోసమే.. గ్రామాభివృద్ధి నిధులకు ప్రతి పైసా లెక్క చెప్పాల్సిందే. రికార్డుల్లో కనిపించే ఖర్చులకు క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు పొంతన ఉందో లేదో తేల్చేందుకు ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ చేపట్టాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

భాగ్యనగర్ తండాలో పారిశుధ్య పనులకు ప్రత్యేక ప్రాధాన్యం

వర్షాల నేపథ్యంలో వ్యాధుల నివారణకు గ్రామవ్యాప్తంగా బ్లీచింగ్ చల్లింపు..

ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యం: సర్పంచ్ బానోత్ హీరాలాల్

కారేపల్లి : గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుపాను ప్రభావంతో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ పారిశుధ్య పనులను సర్పంచ్ బానోత్ హీరాలాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, ప్రజారోగ్య పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వర్షాల అనంతరం ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామంలో నిరంతరం పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, వార్డు సభ్యుడు గాంధీ, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, నంద, రమేష్, రాందాస్, గణేష్, రాధా, లకన్,

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గ్రీన్ దీపావళి వేడుకలు

పర్యావరణ రహిత దీపావళి కోసం స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ప్రయత్నం



ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 7 స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం కాలుష్య రహితంగా, పర్యావరణహితంగా గ్రీన్ దీపావళి వేడుకలను సంబరంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల ముగ్గులతో, పూల ముగ్గులతో తీర్చిదిద్దారు. అనంతరం లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నూనె ప్రమిదలను వెలిగించి దీపావళి వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా జరిపారు. గ్రీన్ దీపావళి సందేశాన్ని చెబుతూ స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు నిర్వహించిన దీపావళి సంబరాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయిఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి వేడుకలను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. చెడుపై మంచి విజయం సాధించిన ప్రతీకగా పురాణాల కాలం నుంచి దీపావళి సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. దీపావళి వెలుగుల ప్రస్థానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని తెలిపారు. కాలుష్యాన్ని కలగజేయకుండా, పర్యావరణాన్ని రక్షించుకునే విధంగా దీపావళి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం..

ప్రజా విముక్తి పోరాటమే లక్ష్యం

టేకులగూడెంలో విప్లవ అమరవీరులకు ఘన నివాళి..

వారి ఆశయ సాధనకు ఐక్యంగా కదలాలి:

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి : ప్రజల హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారు కన్న కలల సమాజ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో శుక్రవారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామానికి చెందిన అమరవీరులు కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణతో పాటు వివిధ ప్రజా ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. 1969లో నక్సల్బరి ఉద్యమంతో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు విప్లవోద్యమం భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా